


నేటి ఉదయం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : విజయనగరం | శనివారం 31-10-2026 | చీఫ్ ఎడిటర్ : కె వి ఎల్ ఎస్ బాలసుబ్రహ్మణ్యం | సంపుటి : 1 | సంచిక : 101 | పేజీలు : 4 | వెల : 2.00

తుఫాన్ నష్టంపై సమగ్ర అంచనా.. ప్రతి బాధితుడికీ న్యాయం చేస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు

ఉదయం ప్రతినిధి – మొగల్తూరు

తుఫాన్ బాధితులను అన్ని విధాలా ఆదుకోవడమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, బాధితులకు అండగా నిలిచి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయక చర్యలు కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికల కంటే ప్రజల సంక్షేమం, బాధిత కుటుంబాల భవిష్యత్తే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు మండలంలో ముఖ్యమంత్రి పర్యటించి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొట్రేవు గ్రామంలో తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తుఫాన్ ప్రారంభమైనప్పటి నుంచి పరిస్థి తులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల ప్రాణనష్టాన్ని చాలావరకు తగ్గించగలిగామని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో ఆస్తి, పంట నష్టం జరిగినప్పటికీ బాధితులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రజలకు అవగా హన కల్పించడంతో పాటు అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలుగా సిద్ధం చేశామని ముఖ్యమంత్రి వివరిం చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని, క్షేత్రస్థాయి పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం సమీక్షలు నిర్వ హించామని తెలిపారు. ఈ ముందస్తు చర్యల కారణంగా ప్రాణనష్టం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు ఒకరిద్దరు ప్రాణాలు కోల్పోయారని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. తుఫాన్ రోజున సుమారు పన్నెండువేల ఐదు



వందల చెట్లు, నాలుగు వేల ఐదు వందల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని వెల్లడించారు. విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టామని, అవసరమైన సిబ్బందిని తెలంగాణ నుంచి కూడా పంపించాలని కోరినట్లు తెలిపారు. ఎల్లుండి ఉదయానికి గృహ విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తా మని, ఆ తరువాత వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను పున రుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించా రు. కమ్యూనికేషన్ వ్యవస్థను మరుసటి రోజు ఉదయా నికల్లా పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పా రు. తుఫాన్ నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర బృందం రేపు లేదా ఎల్లుండి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. తుఫాన్ కారణంగా ఉమ్మడి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలతో పాటు వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. రైతులకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి తగిన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. పంటల బీమా చెల్లించిన రైతులకు బీమా పరిహారం అందుతుందని, దానికి అదనంగా హెక్టారుకు ఇరవై ఐదు వేల రూపాయల చొప్పున పెట్టుబడి రాయితీ కల్పిస్తామని ప్రకటించారు. పంటల బీమా చేయించుకోని రైతులు భవిష్యత్తులో తప్పనిసరిగా బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచిం చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో బీమా రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. తుఫాన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లకు పది వేల రూపాయలు, నష్టపోయిన కిరాణా దుకాణాలకు ఇరవై ఐదు వేల రూపాయల చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. జీవనోపాధి దెబ్బతిన్న చేనేత కార్మికులను ఆదుకునేం దుకు ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులు, చిరువ్యాపారులు, చేనేత కార్మికులు, ఇతర వృత్తులపై ఆధారపడి జీవించే కుటుంబాలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మొత్తం అరవై ఐదు రకాల పంటలకు ఎంతమేర నష్టపరిహారం అందించాలనే అంశంపై ఇప్పటికే నిర్ణయాలు తీసుకున్నా మని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయిలో సమగ్ర పంట, ఆస్తి నష్టాల అంచనాలు నిర్వహిస్తామని చెప్పారు. అధికారులు ప్రతి గ్రామంలో పర్యటించి బాధితుల వివరాలను సేకరించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నష్టపరిహారం విషయంలో ఎవరూ అన్యాయానికి గురికాకుండా చూస్తామని, చివరి బాధితుడికి కూడా న్యాయం జరిగేంతవరకు సహాయక చర్యలు కొనసాగుతాయని భరోసా ఇచ్చారు. తుఫాన్ కారణంగా అక్వా రంగానికి జరిగిన నష్టాన్ని కూడా ప్రభుత్వం సమగ్రంగా సమీక్షిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. చేపల చెరువులు, రొయ్యల సాగు, ఇతర అనుబంధ రంగాలకు కలిగిన నష్టాన్ని పరిశీలించి బాధితులను ఆదుకునే మార్గాలను అన్వేషిస్తామని చెప్పారు. మత్స్యకారులు, అక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల ద్వారా తెలుసుకుని తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటం, ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమని సూచించారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజల్లో కూడా బాధ్యతాయుతమైన ప్రవర్తన ఉండాలని అన్నారు. గోదావరి జిల్లాల్లో దీర్ఘకాలంగా ఉన్న మురుగునీటి పారుదల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. సుమారు మూడు వేల కోట్ల రూపాయల వ్యయంతో డ్రైనేజీ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపడతామని వెల్లడిం చారు. వర్షపు నీరు సక్రమంగా బయటకు వెళ్లేలా కాలువలు, డ్రైనేజీలను ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వరదలు, భారీ వర్షాల సమయంలో పంట పొలాలు, నివాస ప్రాంతాలు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వశిష్ట గోదావరి నది ప్రక్షాళనకు సంబంధించి ప్రత్యేక అధ్యయనం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడటంతో పాటు భవిష్యత్తులో వరదల ప్రభావాన్ని తగ్గించే మార్గాలను పరిశీలిస్తామని తెలిపారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న సౌర విద్యుత్ కేంద్రాల పరిస్థితిని కూడా సమీక్షించి వాటి పునరుద్ధరణకు అవసరమైన సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్, సమాచార వ్యవస్థలు, రహదారులు, వ్యవసాయం, ఉద్యానవన రంగాలకు జరిగిన నష్టాన్ని విడివిడిగా అంచనా వేస్తామని చెప్పారు. రాబోయే రబీ పంట సాగుకు సాగునీటి ఇబ్బందులు ఉండవని రైతులకు భరోసా కల్పించారు. తుఫాన్ వర్షాల కారణంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన జలాశయాలు నిండాయని, అందువల్ల రబీ సాగుకు అవసరమైన నీటిని అందించేందుకు అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వానికి ఎన్ని ఇతర పనులు ఉన్నప్పటికీ తుఫాన్ బాధితులను ఆదుకోవడానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రతి దశలోనూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేవలం తాత్కాలిక సహాయం అందించడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి విపత్తుల వల్ల నష్టం తగ్గేలా శాశ్వత ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. నష్టాల అంచనా నుంచి పరిహారం పంపిణీ వరకు ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి బాధితుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఉదయం ప్రతినిధి – అమరావతి

తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించే దిశగా అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. మత్స్యకారుల జీవనో పాధికి భరోసా కల్పించడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో వారు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కేవలం తాత్కాలిక సహాయక చర్యలకే పరిమితం కాకుండా దీర్ఘకాలిక ప్రయో జనాలు కలిగించే ప్రణాళికలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం కాకినాడ జిల్లాపై అర్నబ్ తుఫాన్ ప్రభా వం, బాధితులకు అందిస్తున్న సహాయక చర్యలపై జిల్లా యంత్రాంగం, తీర ప్రాంత గ్రామాల ప్రజలతో ఉప ముఖ్య మంత్రి వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వేట కార్యకలాపాలకు కలిగిన ఆటంకాలు, తీర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారు లకు దిశానిర్దేశం చేశారు. తీర ప్రాంతాల్లో నివసించే మత్స్య కార కుటుంబాలు ప్రకృతి వైపరీత్యాల సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నా రు. ముఖ్యంగా తుఫాన్లు, సముద్ర అలల ఉద్ధృతి, తీర ప్రాంత కోత కారణంగా వారి నివాసాలు, వేట పడవలు, వలలు, ఇతర జీవనోపాధి వనరులకు నష్టం వాటిల్లే ప్రమా దం ఉందని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వేట పడవలకు బీమా సౌకర్యం కల్పించే అంశంపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పడవలు ప్రమాదాలకు గురైనప్పుడు లేదా ప్రకృతి వైపరీత్యాల కార ణంగా దెబ్బతిన్నప్పుడు మత్స్యకారులు తీవ్రంగా నష్టపో కుండా బీమా సదుపాయం ఉపయోగపడుతుందని అభిప్రా యపడ్డారు. ఈ అంశానికి సంబంధించిన సాధ్యాసాధ్యాలు, అవసరమైన విధివిధానాలు, ఆర్థికపరమైన అంశాలను పరిశీలించి నివేదిక రూపొందించాలని అధికారులకు సూచించారు. మత్స్యకార గ్రామాల్లో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించేందుకు దీపావళి పండుగ అనంతరం తీర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గ్రామాలకు వెళ్లి



మత్స్యకారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలు సుకుంటానని చెప్పారు. వేటకు వెళ్లే సమయంలో ఎదుర వుతున్న ఇబ్బందులు, పడవల భద్రత, తీర ప్రాంత రక్షణ, మౌలిక సదుపాయాలు, జీవనోపాధికి సంబంధించిన అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేస్తానని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీ లించిన తర్వాత వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. మత్స్యకారుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని ఆచరణ సాధ్యమైన ప్రణాళి కలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఉప్పా డ తీర ప్రాంతంలో సముద్రపు కోత నివారణకు చేపడు తున్న రక్షణ గోడ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత గ్రామాలకు సముద్రపు అలల ఉద్ధృతి వల్ల కలిగే ప్రమాదా లను తగ్గించేందుకు రక్షణ చర్యలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న రక్షణ ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన చోట అదనపు చర్యలు చేపట్టాలని సూచిం చారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. తీర ప్రాంత ప్రజల నివాసాలు, ఆస్తులు, జీవనోపాధికి భద్రత కల్పించేలా శాశ్వత ప్రాతిపదికన పరిష్కారాలు అన్వేషించాలని తెలిపారు. అర్నబ్ తుఫాన్ కారణంగా కాకినాడ జిల్లాలో ప్రభావితమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు సమర్థవంతంగా కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో అధికా రులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మత్స్యకారుల సమస్యలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని వారి నష్టాలను అంచనా వేయాలని తెలిపారు.



అసలు కోలగట్ల వీరభద్రస్వామి మొన్న అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయింది.. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్లో అప్పటికి రెండున్నరేళ్ల పాలనలో సాగిన వ్యవహారాల కారణంగానే.. స్వామి 2019..24 మధ్య నియోజకవర్గాన్ని.. ఆయన కూతురు శ్రావణి 2021..26 మధ్య విజయనగరాన్ని గొప్పగా అభివృద్ధి చేసినట్టు చెప్పుకుంటూ.. ఆ అభివృద్ధిని చూసి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలలో గెలిపించాలని కోరుతున్నా.. నిజానికి తండ్రీకూతుళ్లు కార్పొరేషన్లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండున్నరేళ్లలో సాగించిన పాలనపై విజయనగరం ప్రజలు తిరుగులేని తీర్పును మొన్న అసెంబ్లీ ఎన్నికలలోనే ఇచ్చేసారు. ఇప్పుడు మళ్ళీ కొత్తగా ఇచ్చే తీర్పులో మార్పు ఉండే అవకాశం ఉంటుందా.. అంటే.. ప్చ్..ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల చేదు అనుభవం తర్వాత కూడా గత రెండున్నరేళ్లలో కార్పొరేషన్ ఏలికల తీరులో మార్పు లేదు.. ఆ పాలకవర్గాన్ని తెర వెనక ఉండి నడిపించిన పెద్దమనిషి వైఖరి కూడా అదే తీరు..ఇక మొత్తం నగరంలోనే గాక ఊరికి దూరంగా వేరే ఊళ్ళలో కూడా రియల్ ఎస్టేట్ దురాగతాలు సాగించిన "కౌశ"లాల విజృంభణ మరింత విశృంఖలంగా సాగడంతో ప్రజలు గత రెండున్నరేళ్లలో నిర్ణయం మార్చుకునే అవకాశం ఉంటుందా.. మళ్ళీ ప్చ్..అదే స్వామి.. అదే శ్రావణి..అదే "కౌశ"లం..! ఇవి చాలవన్నట్టు అసెంబ్లీ ఎన్నికల పరా(భవం)జయం తర్వాత కొందరు..నిన్నగాక మొన్న మునిసిపల్ ఎన్నికల నగారా మోగుతుందనగా చాలా మంది కోలగట్ల శిబిరాన్ని వదిలి వెళ్ళిపోవడం ఇంకా.. ఇంకా అనేక ప్రశ్నలకు.. సందేహాలకు తావిచ్చింది. ముఖ్యంగా రాంపండు వంటి అత్యంత సన్నిహితుడు కూడా స్వామికి గుడ్ బై చెప్పేశారంటే..ఎన్నో డిస్కషన్లు..! నిజానికి రాంపండు స్వామి కారణంగానే..స్వామి కోసమే రాజకీయాల్లోకి వచ్చారు. 2005 మున్సిపల్ ఎన్నికలలో స్వామి అవసరం కోసం రాంపండుని రాజకీయాల్లోకి తెచ్చి కౌన్సిలర్ పదవికి పోటీ చేయించారు..రాంపండు జిందాబాదు అంటూ ప్రచారం చేసుకుని ఆ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిచిన రాంపండు అటు తర్వాత వరుసగా కౌన్సిలర్ గా గెలుస్తూ వస్తున్నారు. ముందు రాంపండు జిందాబాదు..నిరంతరంగా స్వామి జయహో.. మొన్న మునిసిపల్ ఎన్నికల నుంచి శ్రావణి జిందాబాదూ.. చివరకు కౌశిక్ జయహో అనడమే తప్ప ఆయనకు వచ్చిన ప్రమోషన్ ఏమీ లేదు.ఆయనకే కాదు సంవత్సరాలుగా స్వామినే అనుసరించి ఉన్న ఆశపు వేణు.. రాజేష్ వంటి వారు కూడా అక్కడే ఉన్నారు. అదే చేస్తున్నారు. మహా అయితే విజయనగరం కార్పొరేషన్ గా మారింది గనుక వారు కౌన్సిలర్ అనే పదవి నుంచి కార్పొరేటర్ అనే స్థాయికి వెళ్ళారు గాని ఇతరత్రా అంటే ఆర్ధికంగా ఎదిగారేమో గాని హోదా పరంగా అక్కడే ఉన్నారు. ఆ ఇద్దరిలో ఎవరూ.. వారితో పాటు రాంపండు ఒక్కనాడు కూడా వైస్ చైర్మన్.. డిప్యూటీ మేయర్ స్థాయికి చేరుకోలేదు.. రాంపండుది అంతకు ముందు నుంచి కూడా వ్యాపార కుటుంబమే అయినా స్వామితో జత కలిశాక విస్తృతి పెంచి.. సాక్షాత్తు ఆయనతోనే భాగస్వామిగా

కలిసి మూడు పువ్వులు "ఆర్" కాయలుగా వ్యవహారాలు..వ్యాపారాలు నడిపించి..వ్యవహారంలో చెడిందో..వ్యాపారంలో చెడిందో మొత్తానికి స్వామిని..వైసిపిని వదిలి తెలుగుదేశంలో చేరి అక్కడ గౌరవంగా తన కొడుక్కి కార్పొరేటర్ టికెట్ తెచ్చుకున్నారు..స్వామి శిబిరం నుంచి రాంపండు నిష్క్రమణ జగన్ నుంచి విజయసాయి రెడ్డి.. సత్తిబాబు నుంచి చిన్న శ్రీను దూరం కావడం రాష్ట్ర స్థాయి.. ఉత్తరాంధ్ర లెవెల్ అంత సంచలనం కాకపోయినా ఈ ఊళ్ళో పెద్ద వార్తావిశేషమే.. డిస్కషన్ పాయింటే.. చేసిన అభివృద్ధి.. నీతినిజాయితీ నిబద్ధత(?) చూసి స్వామి తన కూతురు శ్రావణికి ఓటు వెయ్యమంటున్నారు గాని జనం ఈ ఎన్నికల వేళ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల మాదిరి చాలా చూస్తున్నారు.. ఇంకా చాలా మాట్లాడుకుంటున్నారు.. తీర్పు ఇవ్వబోతున్నారు..!

ఎన్డీఏ కూటమి పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

హోం మంత్రి వంగలపూడి అనిత




జర్నలిస్ట్ వాయిస్ - అనకాపల్లి

ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతా ల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యం ఇస్తోందని, ఇప్పటికే పలు గ్రామాల్లో రహదారుల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేశామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. శుక్రవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత విస్తృతంగా పర్యటించారు. ఎస్.రాయ వరం, పాయకరావుపేట మండలాల్లోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నాయకత్వాన్ని దృష్టిలో ఉం చుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. గ్రామా ల్లో అభివృద్ధి పనులు కొనసాగాలంటే స్థానిక సంస్థల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చే అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ప్రజలకు అవసరమైన రహదా రులు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న పలు పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. పాయకరా వుపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అడ్డరోడ్డు నుంచి నర్సీపట్నం వరకు రహదారి నిర్మాణ పనులను పూర్తి చేశామని హోం మంత్రి వెల్లడించారు. ఈ రహదారి అందు బాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి వల్ల గ్రామాల మధ్య అనుసంధానం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపా రు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమలు, టాయ్ పార్క్ వంటి పారిశ్రామిక ప్రాజెక్టులు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అనిత వివరించారు. ముఖ్యంగా టాయ్ పార్క్ ఏర్పాటుతో సుమారు ఇరవై ఐదు వేల మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి పరిశ్రమలు దోహదపడతాయని పేర్కొన్నారు.

సాయిశ్రీని గెలిపించి పార్వతీపురం అభివృద్ధికి సహకరించండి

- ప్రజలకు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు
- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చైర్‌పర్సన్ అభ్యర్థి పట్నాన సాయిశ్రీతో పాటు 36 వార్డుల వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి.
- వైసీపీ ప్రచార ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు.
- నేటి ర్యాలీ ఎన్నికల ర్యాలీలా కాకుండా విజయోత్సవ ర్యాలీలా ఉందన్న మాజీ టిట్కో చైర్మన్ జమ్మూన ప్రసన్న కుమార్



ఉదయం ప్రతినిధి - పార్వతిపురం

పార్వతిపురం పురపాలక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చివరిరోజు స్థానిక మాజీ శాసనసభ్యులు, సమన్వయకర్త అలజంగి జోగా రావు సారధ్యంలో శుక్రవారం చైర్పర్సన్ అభ్యర్థి మరియు వార్డు కౌన్సిలర్ సభ్యులు, పట్టణ వైసిపి శ్రేణులు వేలాదిమందితో కలిసి భారీ ఎత్తున ప్రచార ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించ డం జరిగినది. బెలగం ఐటిడిఏ బంకు వద్ద నుంచి వైఎస్ఆర్ విగ్రహం కోదలు మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించి వైసిపి అభ్యర్థులకు పట్టణ ప్రజానీకం తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేయడంతో పాటు వైఎస్ జగన్ కి తోడుగా ఉన్నామన్న సంకేతాన్ని ఇవ్వడం జరిగినది. ప్రచారాలి అనంతరం పాత బస్టాండ్ వద్ద చైర్పర్సన్ అభ్యర్థి పట్నాన సాయిశ్రీ కార్యక ర్తలు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు మేరకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చైర్పర్సన్ అభ్యర్థి పట్నాన సాయిశ్రీతో పాటు 36 వార్డుల వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి. వైసీపీ ప్రచార ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు. నేటి ర్యాలీ ఎన్నికల ర్యాలీలా కాకుండా విజయోత్సవ ర్యాలీలా ఉందన్న మాజీ టిట్కో చైర్మన్ జమ్మూన ప్రసన్న కుమార్ ఉదయం ప్రతినిధి - పార్వతిపురం పార్వతిపురం పురపాలక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చివరిరోజు స్థానిక మాజీ శాసనసభ్యులు, సమన్వయకర్త అలజంగి జోగా రావు సారధ్యంలో శుక్రవారం చైర్పర్సన్ అభ్యర్థి మరియు వార్డు కౌన్సిలర్ సభ్యులు, పట్టణ వైసిపి శ్రేణులు వేలాదిమందితో కలిసి భారీ ఎత్తున ప్రచార ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించ డం జరిగినది. బెలగం ఐటిడిఏ బంకు వద్ద నుంచి వైఎస్ఆర్ విగ్రహం కోదలు మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించి వైసిపి అభ్యర్థులకు పట్టణ ప్రజానీకం తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేయడంతో పాటు వైఎస్ జగన్ కి తోడుగా ఉన్నామన్న సంకేతాన్ని ఇవ్వడం జరిగినది. ప్రచారాలి అనంతరం పాత బస్టాండ్ వద్ద చైర్పర్సన్ అభ్యర్థి పట్నాన సాయిశ్రీ కార్యక ర్తలు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపు మేరకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చైర్పర్సన్ అభ్యర్థి పట్నాన సాయిశ్రీతో పాటు 36 వార్డుల వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి. వైసీపీ ప్రచార ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు. నేటి ర్యాలీ ఎన్నికల ర్యాలీలా కాకుండా విజయోత్సవ ర్యాలీలా ఉందన్న మాజీ టిట్కో చైర్మన్ జమ్మూన ప్రసన్న కుమార్ అందరికీ తెలుసు అవతలి పార్టీ అభ్యర్థి ఎవరు అన్నది, మీరు ఫ్యాన్స్ఫాన్ గుర్తుకు ఓటు వేస్తే పార్వతిపురాన్ని సంరక్షించు కున్న వాళ్ళు అవుతారని, అదే కూటమి పార్టీకి ఓటు వేస్తే పార్వతీపురాన్ని అమ్ముకున్న వాళ్ళు అవుతామన్న వాస్తవాన్ని గ్రహించి మీరు అందరూ పార్వతీపురం పట్టణాన్ని సేవ్ చేయాలి అంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సాయి శ్రీ నీ 36 వార్డుల వైసీపీ కౌన్సిల్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరికీ పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో వైసిపి పార్టీ ప్రతిని ధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు యువత కోసం మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం

రాష్ట్ర సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఉదయం ప్రతినిధి - గజపతినగరం

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతోనే మహాకూట మిగా ఏర్పడి మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసామని రాష్ట్ర సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాకూటమి నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్డీఏ అభివృద్ధికి పూలబాటయితే వైసీపీ విధ్వంసానికి ప్రతిరూపమని ఆరోపించారు 2014-19లో అభివృద్ధిని 2019- 24 లో విధ్వాంశం చేశారు గత ప్రభుత్వం విధానాల వలనే రాష్ట్రానికి కనీసం పెట్టుబడి రాలేదని ఆరోపించారు స్థానిక ఎన్నికల్లో ఓటమి అభ్యర్థికి మెజార్టీ ఇస్తే రాష్ట్ర మంత అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయప డ్డారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మర్రపు సురేష్ మాట్లాడుతూ కూటమి నాయకులు కార్యకర్తలు మధ్య ఎలాంటి విభేదాలు ఉండకూడదని అందరూ కలిసి మహాకూటమికి విజయానికి కృషి చేయాలని ఏదైనా విభేదాలుంటే సర్దుబాటు చేసుకోవా లని అభిప్రాయపడ్డారు జనసేన నాయకులు మాజీ మం త్రి పడాల అరుణ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మహా కూటమి తరపున పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులం దరికీ విజయం చేకూర్చాలని ఆమె పిలుపునిచ్చారు జడ్పిటిసి అభ్యర్థి రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో పోటీ చేయడాలానే నిర్ణయంతోనే నేను పోటీ చేస్తున్నానని ఆమె అన్నారు గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే ట్రిపుల్ సర్కార్ కు అవకాశం ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

35 వార్డు అభివృద్ధి నా లక్ష్యం

35 వార్డ్ జనసేన అభ్యర్థి సరిపల్లి అశ్విని



ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో 35 వార్డు అభివృద్ధి నా లక్ష్యం అని జనసేన అభ్యర్థి సరిపల్లి అశ్విని తెలిపారు. శుక్రవారం ఉద యం 35 వార్డులు పండ వీధి, తెలకలవీధి ,కుసుమ గడ్డి వీధిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించి 35 వార్డు ప్రజలు జన సేన అభ్యర్థి గ్లాస్ గుర్తుకు మరియు కూటమి చైర్పర్సన్ అభ్యర్థి బెలగాం కరుణ ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా 35 వార్డు నాలుగు వీధిలో నాయకులతో కలిసి ప్రచారం చేసి పలు సమస్యలను గుర్తించానని అన్నారు. కూటమి నాయకత్వంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.తాము ఓటు వేసి గెలిపించడం వెంటనే మా వార్డు ప్రజలకు త్రాగునీరు, కాలువలు, డంపింగ్ యార్డ్ ఉంటే, డ్రైనేజీ శుభ్రత పలు సమస్యలు నెరవేర్చుతానని ఆమె అన్నారు.అనుభవం ఉన్న చైర్పర్సన్ అభ్యర్థి గెలిపించుకోవడమే మన లక్ష్యం అని ఆమె తెలిపారు. ఇప్పటికే నియోజకవ ర్గంలో ఎమ్మెల్యే విజయచంద్ర అభివృద్ధి వైపు అడుగులు వేసి పట్టణాన్ని సుందరీ కారణంగా తయారు చేస్తున్నారని అన్నారు. ఓటర్ ప్రజలందరూ కూడా దయచేసి తమ అమూల్యమైన ఓటును గ్లాస్ గుర్తుపై వేసి గెలిపించాలని అలాగే చైర్పర్సన్ అభ్యర్థి బెలగాం కరుణాని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి ఒక్కరు ఓటర్ న కోరుకుంటున్నానని ఆమె అన్నారు.

ప్రజా సంక్షేమం. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాను

ఎం గుమడం వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి రాగోలు సన్యాసమ్మ

ఉదయం ప్రతినిధి - గజపతినగరం



మండలంలోని యం.గుమడం గ్రామం లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తాననీ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి రాగోలు సన్యాసమ్మ ప్రచార కార్యక్రమం లో అన్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వైసిపి సీనియర్ నాయ కులు బొడ్డు రాంబాబు. మిగతా పెద్దలు సహ కారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ. సంక్షేమం విద్య, ఉపాధి మౌలిక వసతులు కల్పన కోసం తమ వంతు కృషి చేస్తామని ఆమె అన్నారు నియోజ కవర్గ సమన్వయకర్త బొత్స అప్పల నరసయ్య ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని రేపు జరగబోవు స్థానిక ఎన్నికల్లోవైసిపి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అఖండ విజయం చేకూర్చాలని ఆమె కోరారు గతంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ప్రస్తుత ప్రభుత్వానికి బ్యారేజ్ వేసుకొని వాటర్లో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు గ్రామంలో అభివృద్ధి జరగాలంటే వైసీపీకే సాధ్యమని మాజీ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు రాంబాబు తో సహా మిగతా పెద్దలను కలుపుకొని వారి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రెండు ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బందికి ప్రత్యేక సూచనలు



- అక్టోబర్ 31న మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరు కావాలి
- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎన్. ప్రభాకర రెడ్డి

ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

మున్సిపల్ ఎన్నికలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది విషయంలో ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా కొంతమంది సిబ్బందికి మున్సిపల్ ఎన్నికలతో పాటు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికల విధులు కూడా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సిబ్బందికి అక్టోబర్ 31వ తేదీ శనివారం ఉదయం మున్సిపల్ ఎన్నికల విధులతో పాటు జిల్లా పరిషత్ ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అయితే రెండు ఎన్నికలకు విధులు కేటాయించిన సిబ్బంది అక్టోబర్ 31వ తేదీన మున్సిపల్ ఎన్నికల విధులకు మాత్రమే హాజరు కావాలని, అదే రోజు నిర్వహించే జిల్లా పరిషత్ ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అక్టోబర్ 31వ తేదీన మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరై, జిల్లా పరిషత్ ఎన్నికల శిక్షణ తరగతులకు హాజరు కాని సిబ్బందికి నవంబర్ 3వ తేదీన ప్రత్యేకంగా జిల్లా పరిషత్ ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కేవలం జిల్లా పరిషత్ ఎన్నికల శిక్షణ తరగతులకు మాత్రమే విధులు కేటాయించిన సిబ్బంది అక్టోబర్ 31వ తేదీ శనివారం తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎన్. ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు సంబంధించి జారీ చేసిన సూచనలు, ఉత్తర్వులను సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని తెలిపారు

2, 11వ వార్డుల అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే సతీమణి అనూష విస్తృత ప్రచారం




ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం 2, 11వ వార్డుల అభ్యర్థులు గేదెల రామారావు, బలగ మధులకు మద్దతుగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సతీమణి అనూష విస్తృత ప్రచారం నిర్వహించారు. జగన్నాథపురం, కొత్తవలసలోని పలు వీధులలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, పార్వతీపురం పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్వతీపురం పట్టణంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

వేలాది మందితో పార్వతీపురం పట్టణాన్ని పసుపుమయం చేసిన ఎమ్మెల్యే విజయ చంద్ర



ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

పార్వతీపురం పట్టణంలో తెలుగు దేశం పార్టీ భారీ ర్యాలీ నిర్వహించింది. పార్వతీపురం పట్టణాన్ని పసుపుమయం చేసింది. పట్టణంలోని 36 వార్డుల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పార్వతీపురం ప్రధాన రహదారి నిండిపోయింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర నేతృత్వంలో కూటమి పార్టీల చైర్మన్ అభ్యర్థి బెలగం కరుణ, కౌన్సిలర్ అభ్యర్థులు నిర్వహించిన ఈ భారీ ర్యాలీ దిగ్విజయంగా సాగిం ది. పాత బస్టాండ్ జంక్షన్ నుంచి బయల్దేరిన ఈ ర్యాలీ సరిగ్గా 5 గంటల సమయానికి, కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. ర్యాలీ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే విజయచంద్ర టీడీపీ నాయకులు, కార్యకర్త లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తాము చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూనే.. మాజీ ఎమ్మెల్యే పై విమర్శల వర్షం కురిపించారు. తమ కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించి పార్వతీపు రం పట్టణాన్ని అభివృద్ధి చెందేలా .. తమకు అవకా శం ఇవ్వాలని కోరారు. సైకిల్ గుర్తు, కూటమి పార్టీల గుర్తులపై ఓటేసి చైర్మన్ అభ్యర్థి బెలగం కరుణ ను, కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం పార్వతీపురం అభివృద్ధికి 162 కోట్ల రూపాయలతో అనేక రోడ్లు, మంచినీటి సరఫరా పథకం పనులను ప్రారంభిం చిన సంగతి గుర్తు చేశారు. గత వైసీపీ పాలకవర్గం లో తాము తెచ్చిన నిధులను కూడా ఖర్చు చేయ నివ్వలేదని, కౌన్సిల్ వాయిదా వేసి పారిపోయేవారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో పెన్షన్లు పెంచా మని, ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని గుర్తు చేశారు.టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి చూపిస్తున్నామని అన్ని విషయాలు గుర్తుంచుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే తమను గెలిపిస్తే.. పార్వతీపురం పట్టణం లో రోడ్లు వేస్తామని అంటున్నాడని, గత ఐదేళ్ల లో ఒక రోడ్లు కూడా వేయకుండా .. ఇప్పుడు తాము వేసిన రోడ్లు మీద నడుస్తూ వచ్చి రోడ్డేస్తానని అంటు న్నాడని, ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. గత ఐదేళ్ల కాలంలో పార్వతీపురం పట్టణా నికి గ్రహణం పట్టిందని .. ఆ గ్రహణం పేరే వైసీపీ అని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో పార్వతీ పురం పట్టణానికి అవసరమైన తోటపల్లి మంచినీటి పథకానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుం డా.. ఇప్పుడు వచ్చి తాను తోటపల్లి పథకానికి పూర్తి చేస్తామని మాటలు చెబుతున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు తో మాట్లాడి, తాము 100 కోట్ల రూపాయలతో తోటపల్లి మంచినీటి పథకానికి శంకుస్థాపన చేసామని మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తామని, ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీళ్లు ఇస్తానని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇక పార్వతీపురం పట్టణానికి ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ ను తీస్తే గానీ గతంలో ఓట్లు అడగనని గతంలో మాజీ ఎమ్మెల్యే అన్నాడని, ఇప్పుడు మరలా వచ్చి డంపింగ్ యార్డ్ ను తీసేస్తా మని మాయమాటలు చెప్పి ఓట్లు అడిగుతున్నాడని విమర్శించారు. గత ఐదేళ్ల కాలంలో అధికారం ఇచ్చినందుకు పార్వతీపురం పట్టణంలో చెరువుల్ని రియల్ ఎస్టేట్‌లుగా మార్చేసారని ఎమ్మెల్యే విజయ చంద్ర, మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు కురిపించారు. పార్వతీపురం పట్టణాన్ని అభివృద్ధి చేయలేదు కానీ, తన కుటుంబాన్ని మాత్రం అభివృద్ధి చేసుకున్నాడని ఎమ్మెల్యే అన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీలో ఏ అభివృద్ధి జరిగినా.. అది తెలుగు దేశం పార్టీ హయాంలో జరిగిందని, ఆ విషయాన్ని ప్రజలె వరూ మర్చిపోలేని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నా రు. మాజీ ఎమ్మెల్యేను పిట్టలదొర మాదిరిగా కలలు కంటన్నాడని, పగటి పూట వచ్చి.. నేను అది చేస్తాం, ఇది చేస్తా అని హామీ లిస్తున్నాడని అన్నారు. గత ఐదేళ్ల లో నువ్వు చేసిన కబ్జాలు చాలని, మహిళలు పడిన ఇబ్బందులు చాలని, ఇక నీ అవసరం పార్వతీపురం పట్టణానికి లేదని ఎమ్మెల్యే విజయచంద్ర మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు కురిపిం చారు. ఇక నీ అవసరం మా పార్వతీపురం పట్టణా నికి లేదని ఆయన అన్నారు. వైసీపీ ఒక ఫేక్ పార్టీ అని, ఫేక్ ప్రచారం చేయడంలో వైసీపీ పీహెచ్డీ చేసిందని, ఎమ్మెల్యే విజయ్‌చంద్ర విమ ర్శించారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, ఎస్సీలు, ఎస్టీ లో ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్న పార్టీ తెలు గుదేశం పార్టీ అని అన్నారు. పార్వతీపురం పట్టణం బాగుండాలని పార్వతీపురం సుందరమైన పట్టణం గా మార్చాలన్నా.. తెలుగు దేశం పార్టీని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. దయుంచి ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీల చైర్మన్ అభ్యర్థి బెలగం కరుణ ను కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

బూర్జలో డాక్టర్ శ్రీకాంత్ ఉచిత వైద్య శిబిరం



ఉదయం ప్రతినిధి - పార్వతీపురం

నియోజవర్గం సీతానగరం మండలం పెద్దంకలం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శుక్రవారం ఉదయం బూర్జ గ్రామంలో తన సిబ్బందితో కలిసి గ్రామస్తులకు వైద్య తనిఖీలు నిర్వహించిన భాగంలో ఈ మధ్య కాలంలో తుఫాన్ ప్రభావంతో గ్రామాల్లో ప్రజలకు తనిఖీ చేపట్టారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ ప్రభావం బట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రతి రోజు పరిశుభ్రత అవసరమని అన్నారు.సీజన్ వ్యాధిని బట్టి ప్రతిరోజు కాచ్చిన నీరు తాగాలని తెలిపారు .ఏదైనా రోగులు వ్యాధుల పట్ల ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రావాలని తెలిపారు. రోగులకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ఉచిత మందులను అందించారు. మరియు ముఖ్యంగా ఎటువంటి అంటువ్యాధులు రాకుండా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ వి.వి . గోపాలరావు , ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డోన్ మున్సిపాలిటీలో హోరాహోరీ పోరు

- కోట కుటుంబంపై విమర్శలతో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రచారం
- టీడీపీ కూటమి ఆధిపత్యానికి సవాల్

ఉదయం ప్రతినిధి - కర్నూలు



డోన్ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఐదేళ్ల పాటు నియోజకవర్గంలో ఆధిపత్యం చలాయించిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, స్థానిక సంస్థల సమరంలో తమ పట్టు కోల్పోకుండా గట్టిగా పోరాడుతున్నట్లు కలరింగ్ ఇచ్చేం దుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నా రు. గ్రామీణ ప్రాంతాల్లో , బేతంచర్ల వంటి సొంత మండలంలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదురై అభ్యర్థులు కొరవడినప్పటికీ, డోన్ పురపాలక సంఘం పరిధిలో మాత్రం తమ ఉనికిని కాపాడుకునేందుకు కోట్ల కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.డోన్ పట్టణ పరిధిలో వైఎస్సార్‌సీపీకి ఇంకా మిగిలి ఉన్న కొద్దిపాటి వర్గ బలాన్ని ఏకం చేసి, కనీసం పోటీ ఉందనే అభిప్రాయాన్ని కల్పించేందుకు బుగ్గన రోజూ ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఓటమి భయంతోనే ఆయన సానుభూతి కార్డ్ వాడుతున్నారని,కోట్ల సుజాతమ్మపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ద్వారా వివాదాన్ని రాజేసి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల సుజాతమ్మపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. స్వయంగా ఆమే మున్సిపల్ చైర్మన్ బరిలో ఉన్నారు.ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ డోన్ మున్సిపాలిటీని కూటమి ఖాతాలో వేసేందుకు వార్డుల వారీగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. 32 వార్డుల్లో బలమైన స్థానిక నాయకులను పోటీలో నిలిపి, బుగ్గన హయాంలో జరిగిన అభివృద్ధి లోపాలు, అక్రమాలను ఓటర్ల ముందుకు తీసుకెళ్తున్నారు. కోట్ల సుజాతమ్మనే మున్సిపల్ చైర్మన్ గా టీడీపీ హైకమాండ్ ఖరారు చేసింది. గతంలో ఎమ్మెల్యేగా చేసినప్పటికీ పోటీకి సుజాతమ్మ అంగీకరించిరంగంలోకి దిగారు. ఒకవైపు బుగ్గన డోన్ మున్సిపాలిటీలో గట్టిగా పోరాడుతున్నట్లు మీడియా ముందుకు వస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నామినేషన్ల ఘట్టం నుంచే టీడీపీ-జనసేన కూటమి స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తోంది. బలమైన అభ్యర్థి కావడంతో బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపణలతో ఎదురుదాడి చేస్తున్నారు.

విజయవాడ మేయర్ పీఠంపై కూటమి పట్టు

వంగవీటి రాధా ప్రచారంతో వైసీపీలో రాజకీయ కలకలం



ఉదయం ప్రతినిధి - విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు గుండెకాయ వంటి విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికల సమరం క్లైమాక్స్‌కు చేరుతున్న వేళ, క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలు స్పష్టమైన ఏకపక్ష తీర్పును సూచిస్తున్నాయి. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తరఫున మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వంగవీటి రాధాకృష్ణ అనూహ్యమైన ప్రజా మద్దతుతో అత్యంత పటిష్టమైన స్థితిలో దూసుకు పోతున్నారు. బెజవాడ ప్రజానీకంలో వంగవీటి కుటుంబానికి ఉన్న భావోద్వేగ అనుబంధం, దివంగత రంగా అభిమానుల అండదండలతో పాటు, కూటమి పార్టీల ఓటు బ్యాంక్ ఏకతాటిపైకి రావడం రాధాకు అధిక్యాన్ని తెచ్చిపెడుతోంది. డివిజన్లలో కూటమి ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా, సుజనా చౌదరి, జనసేన నేతలు సమన్వయంతో సాగిస్తున్న ప్రచారం రాధా విజయాన్ని ముందే ఖరారు చేసినట్లు కనిపిస్తోంది. గత మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఈసారి కనీస పోటీని కూడా ఇవ్వలేక ఘోరమైన ఆత్మరక్షణలో పడిపో యింది. రాధా వంటి మాస్ లీడర్‌ను ఢీకొట్టేం దుకు బలమైన సామాజిక, రాజకీయ నేపథ్యం ఉన్న అభ్యర్థిని రంగంలోకి దించడంలో ఆ పార్టీ అధిష్ఠానం విఫలమైంది. ఓటమి ఖాయమని ముం దే గ్రహించిన నగరానికి చెందిన ముఖ్య నేతలు, మాజీ మంత్రులు పోటీకి పూర్తిగా ముఖం చాటేశారు. దీంతో అనివార్య పరిస్థితుల్లో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మికే మళ్లీ టికెట్ కేటాయించాల్సి వచ్చింది. అయితే ఆమె ప్రచారం ఏమాత్రం ఊపు లేకుండా అత్యంత సాదాసీదాగా సాగుతుండటం, గత ఐదేళ్ల పాలనలో కార్పొరే షన్‌లో జరిగిన అవినీతి, పన్నుల భారం వంటి ప్రజావ్యతిరేక అంశాలు ఆమెకు తీవ్ర ప్రతిబంధ కంగా మారాయి.వైసీపీ శ్రేణుల్లో నెలకొన్న అంతర్గత అసంతృప్తి, ముఖ్య నేతల సహాయ నిరా కరణ భాగ్యలక్ష్మి అవకాశాలను పూర్తిగా సమాధి చేస్తున్నాయి. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, దేవినేని అవినాష్, మల్లాది విష్ణు వంటి కీలక నేతలు ఎవరికి వారే నామమాత్రంగా దర్శనమిచ్చి వెళ్లిపోతుండటం కేడర్‌ను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. నగరంలో ఎక్కడా వైసీపీ ప్రచార హోరు కనిపించకపోవడం, పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల్లో నమ్మకం లేకపోవడంతో కార్పొరేటర్ అభ్యర్థులు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చేతులెత్తేస్తున్నారు. నాయకత్వ లేమి, సమన్వయ లోపంతో నగరంలో వైసీపీ ఉనికి కేవలం సోషల్ మీడియా పోస్టులకే పరిమితమవుతోంది.ఇదే సమయంలో, ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి ప్రత్యేక ఆకర్షణగా మారిన మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వ్యవహారం క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రభావం చూపలేకపోతోంది. బెజవా డను నిజాయితీగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దు తానంటూ ఆయన ప్రచారం మొదలుపెట్టినప్ప టికీ.. ఆయన కార్యాచరణ అంతా ఏసీ రూములు, మేధావుల సదస్సులు, యూట్యూబ్ ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా లైవ్‌లకే పరిమితమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో బస్తీ ప్రజలు, సామాన్య కార్మికులు, నిరుపేద ఓటర్లను నేరుగా ఆకట్టుకునే మాస్ కనెక్ట్ ఆయన వద్ద లేకపోవడం ప్రధాన లోపంగా మారింది. మేధావి వర్గంలో కొంత సానుభూతి లభించినా, అది విజయానికి అవసరమైన సంఖ్యాబలంగా మారే అవకాశాలు కనిపించడం లేదు.బెజవాడ ఎన్నికల ముఖచిత్రాన్ని పరిశీలిస్తే.. కూటమి అభ్యర్థి వంగవీటి రాధా ప్రచారంలోనూ, ప్రజాధారణ లోనూ ప్రత్యర్థుల కంటే మైళ్ల దూరంలో ముందంజలో ఉన్నారు. వంగవీటి కుటుంబానికి నగరంతో ఉన్న సుదీర్ఘ అనుబంధం, కూటమి సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు రాధాకు దన్నుగా నిలుస్తున్నాయి. విపక్ష వైసీపీ నిస్తేజం, ఏబీవీ ప్రభావం నామమాత్రమే కావడం తో.. బెజవాడ మేయర్ పీఠంపై కూటమి జెండా ఎగరడం లాంఛనమేనని స్పష్టమవుతోంది. రాజ ధాని నగర పరిధిలో విజయవాడ కార్పొరేషన్‌ను దక్కించుకోవడం ద్వారా అమరావతి బ్రాండ్‌ను, కూటమి రాజకీయ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకునే దిశగా రాధా ప్రయాణం సాఫీగా సాగుతోంది.

ఏలూరు మున్సిపల్ పీఠంపై హోరాహోరీ పోరు

అనుభవం, స్థానిక పట్టుతో అప్పలనాయుడు.. గంటా మోహన్ రావుకి రాజకీయ సవాళ్లు!

ఉదయం ప్రతినిధి - ఏలూరు

ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనా యుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తు న్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.

మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట



ఉదయం ప్రతినిధి - రాజమండ్రి

వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరలు నింగినంటు తుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా పెరిగిన ద్రవ్యోల్బణ భారాన్ని సామాన్యులపై పడకుండా నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. రాబోయే దీపావళి పండుగ నుంచే రాష్ట్రంలోని పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా రేషన్ షాపుల్లో నిత్యావసర వస్తువులను మార్కెట్ ధరల కంటే సగానికి పైగా తక్కువ రేటుకే అందుబాటులోకి తేవాలని పౌరసరఫరాల శాఖను ఆదేశించారు.ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25కే పంపిణీ చేయను న్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందను న్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహి ణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

162 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ఉదయం ప్రతినిధి - మెరకముడిదాం

ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 162 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 162 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించి ఓటు వేశారని ఆర్వో ఎన్ కోటేశ్వరరావు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలిం గ్ జరగగా సాయింత్రానికి 162 ఓట్లు పోలయ్యాయి.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

ఏపీకి మళ్లీ వర్ష గండం

ఉదయం ప్రతినిధి - విజయనగరం

అర్నబ్ తుపాను ప్రభావం నుంచి ఏపీ ఇంకా కోలు కోకముందే బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసరా ల్లో ఏర్పడిన ఈ వాతావరణ వ్యవస్థ రానున్న రోజుల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తీర ప్రాంతాల్లో గంటకు 45?55 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే సూచనలు ఉన్నాయి. సముద్రంలో అలజడి ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే అర్నబ్ తుపాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ పరిస్థి తుల్లో మరో అల్పపీడనం ఏర్పడటంతో కోస్తా జిల్లాల ప్రజల్లో ఆందోళన మొదలైంది.వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండండి.

చిత్తూరు రాజకీయాల్లో ఆసక్తికర పోరు!

ఉదయం ప్రతినిధి - తిరుపతి



తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశ నుంచే పరిచయమైన రాజకీయ నాయకుల మధ్య మొదలైన పోటీ, కాలక్రమంలో చిత్తూరు జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి చేరింది. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి.. ఈ ముగ్గురి రాజకీయ ప్రయాణాలు 1978 ఎన్నికలతో కొత్త మలుపు తిరిగాయి. అయితే, వీరిలో పెద్దిరెడ్డి ప్రస్థానం ప్రత్యేకంగా నిలుస్తుంది. తొలి ప్రయత్నాల్లో పరాజయాలు ఎదురైనా, వెనకడుగు వేయకుండా తన రాజకీయ బలాన్ని పెంచుకుంటూ ముందుకు సాగారు. మరోవైపు చంద్రబాబు నాయుడు 1983 ఎన్నికల్లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరి కుప్పం నియోజకవర్గాన్ని తన రాజకీయ కంచుకోటగా మార్చుకున్నారు. ఇలా ఒకే కాలంలో రాజకీ యాల్లోకి వచ్చిన నేతలు వేర్వేరు మార్గాల్లో ఎదిగినా, చిత్తూరు జిల్లా రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు.పెద్దిరెడ్డి రామచంద్రారె డ్డి రాజకీయ ప్రయాణం మాత్రం ఆరంభం నుంచే ఎత్తుపల్లాలతో సాగింది. 1978లో పీలేరు నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనకు తొలి ఎన్నికల్లోనే ఓటమి ఎదురైంది. కాంగ్రెస్ అభ్యర్థి మొగల్ సైపుల్లాబేగ్ విజయం సాధిం చడంతో అసెంబ్లీలో అడుగుపెట్టాలన్న ఆయన ఆశ నెరవేరలేదు. ఆ తర్వాత 1981లో చౌడేపల్లె సమితి ఎన్నికల్లో పోటీ చేసినా కెళవాతి రామకృష్ణారెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు. వరుస ఎదురుదెబ్బలు తగిలినా రాజకీయాలను విడిచిపెట్టకుండా తన ప్రయ త్నాలను కొనసాగించారు. 1985 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పీలేరు నుంచి పోటీ చేసినప్పటికీ మరోసారి ఓటమి తప్ప లేదు. వరుసగా ఎదురైన ఈ ఫలితాలు ఆయ న రాజకీయ లక్ష్యానికి అడ్డుకట్ట వేయలేకపో యాయి. ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుం టూ, నియోజకవర్గంలో తన రాజకీయ పునాదులను బలోపేతం చేసుకోవడంపై దృష్టి పెట్టారు.1989 ఎన్నికలు పెద్దిరెడ్డి రాజకీయ జీవితంలో కీలకమైన మలుపుగా నిలిచాయి. పీలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆయన తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టా రు. అయితే, ఆ విజయంతోనే ఆయనకు ఎదు రులేని రాజకీయ ప్రస్థానం మొదలైందని చెప్ప లేం. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ శ్రీనాథరెడ్డి చేతిలో ఓటమి ఎదు రైంది. కానీ 1999 ఎన్నికల్లో అదే నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి తిరిగి విజయం సాధించారు. ఈ దశ నుంచి పెద్దిరెడ్డి రాజకీయ వ్యూహాలు, స్థానిక సమీ కరణాలు, ప్రత్యర్థుల బలాబలాలను అంచనా వేసే తీరుపై చిత్తూరు జిల్లా రాజకీయాల్లో చర్చ పెరిగింది. ఎన్నికల్లో గెలుపోటములు సహజమైనప్పటికీ, ఓటమి తర్వాత మళ్లీ పుంజుకోవడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన లక్షణంగా కనిపించింది. పీలేరులో ఏర్పరచుకున్న పునాది, తదుపరి రాజకీయ ఎదుగుదలకు బాటలు వేసింది.కాలక్రమంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభావం పీలేరు రాజకీయాలకే పరిమితం కాలేదు. పుంగనూరు నియోజకవర్గంలో తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకుంటూ చిత్తూరు జిల్లా రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగారు. మరోవైపు చంద్రబాబు నాయుడు కుప్పం కేంద్రంగా తన పట్టును కొనసాగించడంతో జిల్లాలో రెండు ప్రధాన రాజకీయ శిబిరాల మధ్య పోటీ మరింత ఆసక్తి కరంగా మారింది. పెద్దిరెడ్డి తన రాజకీయ వారసత్వాన్ని కుటుంబ సభ్యులకూ విస్తరించా రు. కుమారుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఎంపీగా, సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఎమ్మెల్యేగా రాజకీయాల్లో కొనసాగడం కుటుంబ ప్రభా వాన్ని ప్రతిబింబిస్తోంది. అయితే, ఎన్నికల విజ యాలను కేవలం వ్యక్తిగత వ్యూహాలకే ఆపాదిం చలేం. స్థానిక నాయకత్వం, పార్టీ బలం, ప్రజల మద్దతు, నియోజకవర్గ సమస్యలపై స్పందన వంటి అంశాలూ కీలక పాత్ర పోషి స్తాయి. మొత్తంగా చూస్తే, తొలి ఓటముల నుంచి జిల్లా స్థాయి ఆధిపత్యం వరకు పెద్దిరెడ్డి సాగించిన ప్రయాణం చిత్తూరు రాజకీయాల్లో ఆసక్తికరమైన అధ్యాయంగా నిలుస్తోంది.

మున్సిపల్ ఎన్నికలకు 600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

- నవంబర్ 1న ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- పార్వతీపురం, సాలూరు, పాలకొండ పట్టణాల్లో పోలీసుల నిఘా
- శుక్రవారం సాయంత్రం 5 గంటల తర్వాత ఎన్నికల ప్రచారం, సభలు, ర్యాలీలపై నిషేధం
- ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి



ఉదయం ప్రతినిధి – పార్వతీపురం మన్యం జిల్లా

నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీలు, పాలకొండ నగర పంచాయతీ పరిధిలో సుమారు 600 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్తు విధులకు నియమించినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. సాలూరు మున్సిపాలిటీ, పాలకొండ నగర పంచాయతీకి ఒక్కొక్క డీఎస్పీని, పార్వతీపురం మున్సిపాలిటీకి అదనపు ఎస్పీని బాధ్యులుగా నియమించినట్లు పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు రూట్ మార్చ్‌లు నిర్వహించినట్లు తెలిపారు. పోలింగ్ సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి తరలించడం మొదలుకొని, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చే వరకు పటిష్ట భద్రత కల్పిస్తున్నట్లు ఎస్పీ వివరించారు. పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణకు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై నిఘా ఉంచేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా రంగంలోకి దించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేపడుతున్నామని, అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం శుక్రవారం సాయంత్రం 5 గంటల తర్వాత జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. మైకులు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇతర ప్రచార కార్యక్రమాలకు అనుమతి ఉండదని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు కనిపిస్తే సంబంధిత పోలీసు అధికారులకు లేదా 112 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

రాష్ట్రీయ ఏక్తా దివస్' సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహణ

- జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి
- జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన జాతీయ సమైక్యత పరుగు (రన్ ఫర్ యూనిటీ)ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ



ఉదయం ప్రతినిధి – పార్వతీపురం

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు--2026లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం ఉదయం జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ గారు జెండా ఊపి పరుగును ప్రారంభించారు. పార్వతీపురం పట్టణంలోని ఆర్టీసీ కూడలి నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ పరుగులో జిల్లా ఎస్పీ గారితో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, 'ఉక్కు మనిషి'గా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం విశేష కృషి చేశారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం తన యొక్క ఉక్కు సంకల్పం తో సుమారు 500లకు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి ఐక్య భారతదేశ నిర్మాణానికి బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. దేశ తొలి ఉప ప్రధానమంత్రి, హోం మంత్రిగా సేవలందించిన ఆయన దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని 2014 సంవత్సరం నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం రన్ లో పాల్గొన్న వారందరిచే ఎస్పీ గారు రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞను చేయించారు. "దేశం యొక్క ఐక్యత, సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని మరియు నా తోటి దేశస్తులలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తానని నేను గంభీరంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికత మరియు చర్యల వల్ల సాధ్యమైన నా దేశం యొక్క ఏకీకరణ స్ఫూర్తితో నీను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. నా దేశం యొక్క అంతర్గత భద్రతను నిర్ధారించడానికి నా స్వంత సహకారం అందించాలని కూడా నేను గంభీరంగా నిర్ణయించుకున్నాను." అని ప్రతిజ్ఞ చేసారు. అనంతరం పార్వతీపురం పట్టణంలోని ఆర్టిసి కూడలి నుండి మొదలై జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ముగిసిన పరుగు లో పాల్గొని విజేతలుగా నిల్చిన 1) దీ. దివాకర్(మొదటి బహుమతి), 2) ఖ.చందు(రెండవ బహుమతి) , 3) అభిషేఖ్(మూడవ బహుమతి) లకు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐ.పి.ఎస్ గారి చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, పార్వతీపురం డీఎస్పీ శేషయ్య, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, పార్వతీపురం పట్టణ సీఐ వెంకట్రావు, పార్వతీపురం రూరల్ సర్కిల్ సీఐ రంగనాధం, ఏఆర్ ఆర్ఐలు రాంబాబు, నాయుడు, ఆదినారాయణ, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తుంది

మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఉదయం ప్రతినిధి – గజపతినగరం

మండలంలోని పాతబగ్గాశీ గ్రామంలో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తామని అన్నారు గజపతినగరం జడ్పిటిసి అభ్యర్థి రెడ్డి పావని. నీ ఎంపీపీ అభ్యర్థి గంట్యాడ శ్రీదేవి నీ స్థానిక ఎంపీటీసీ అభ్యర్థి కర్రి బంగారు నాయుడు నీ గెలిపించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి అనుమతులు తీసుకోకపోతే చర్యలు: సీఐ

ఉదయం ప్రతినిధి – చీపురుపల్లి



స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం నిర్వహించే అభ్యర్థులు విధిగా నిబంధనలు పాటించాలని, ప్రచారంలో పాల్గొనే అభ్యర్థులు ముందస్తుగా వాహన అనుమతులతో పాటు, మైక్ అనుమతి కూడా తప్పనిసరిగా తీసుకోవా లని, తీసుకోని పక్షంలో చర్యలు తప్పవని సీఐ జి శంకరరావు శుక్రవారం స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా వాహనాలు, మైకులు ఉపయోగిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

గజపతినగరంలో టీడీపీలోకి 30 కుటుంబాలు చేరిక

ఉదయం ప్రతినిధి – గజపతినగరం

గజపతినగరం మండలం యం కొత్తవలస గ్రామం నుంచి వైసీపీ నుంచి 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ముచ్చర్ల గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీరంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మ ట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలోకి వస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



గ్రామాల్లో ఇంటింట కాంగ్రెస్ ప్రచారం



ఉదయం ప్రతినిధి – గుమ్మలక్ష్మీపురం

ఎన్నికల ప్రచారంలో భాగంగా జెడ్పీటీసీ కాంగ్రెస్ అభ్యర్థి అడ్డాకుల చిన్నారావు పార్టీ శ్రేణులతో కలిసి "ఇండియా కూటమి" భాగస్వా మ్య పక్షాలైన సిపిఐ, సిపిఐ ఎంఎల్‌ల సమక్షంలో కన్నయ్యగూడ, లిక్కిడి, కొత్తగూడ, గాజుల గూడ, జొల్లగూడ,కోసింగిభద్ర, గుణద, గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు హస్తం పైన అడ్డాకుల చిన్నారావు, సిపిఐ అభ్యర్థిని మండ0గి నీలమ్మ ఎన్నికల గుర్తు కంకి,కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలక జయరాం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ బాధ్యులు పువ్వుల ప్రసాద్,బిడ్డిక రామూర్తి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు గుణగెంజి జమున,బిడ్డిక ఉషారాణి, బిడ్డికగోపాల రావు,ముస్నగువారు పాల్గొన్నారు.

జనన మరణ ధృవీకరణ పత్రాల జారీలో....

ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి

ఉదయం ప్రతినిధి – విజయనగరం

విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర జనన మరణ విభాగం డిప్యూటీ డైరెక్టర్, డిప్యూటీ చీఫ్ రిజిస్టర్ శ్రీనివాసరావు ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాల యంలో శుక్రవారం ఆయన జనన మరణ ధృవీకరణ పత్రాల జారీ పరిశీ లించారు. నిర్ణీత కాల పరిమితిలోగా జనన, మరణ ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని ఆదేశించారు. సాధారణ పరిశీలనలో భాగంగా నగరపాలకసంస్థ కార్యాలయానికి విచ్చేసిన ఆయన జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో ప్రభుత్వ విధివిధానాలను, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ జి.గిరి గణేష్,ఎంఎస్ ఒ ఇజ్జరోతు రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ కనకల జగన్నాథరావు (జగన్)తదితరులు పాల్గొన్నారు.





జాగరం సెగ్మెంట్‌లో వైసిపి అభ్యర్థి అశ్విని గజపతిరాజుకు బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు




ఉదయం ప్రతినిధి – జామి

మండలంలోని జాగరం సిమెంట్‌కు సంబంధించి వైసీపీ అభ్యర్థి అయిన అశ్విని గదుపతి రాజుకు సెగ్మెంట్‌కు సంబంధించిన మూడు గ్రామాల ప్రజలు జాగరం పావడ చింతాడ గ్రామాల ప్రజలు బ్రంహా రథం పడుతున్నారు ఓటు అభ్యర్థనకు వెళుతున్న ర్యాలీలో అనేకమంది ప్రజలుతరలి వస్తూ అశ్వని గజపతిరాజును గెలిపించి తీరుతావని నినాదాలు చేస్తూ ఇంటింటా ప్రచారాలు సాగిస్తున్నారు జాగారం చింతాడ ప్రజల్లో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన వైసిపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరగాయని ముమ్ముందు వైసిపి అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే మా గ్రామాలు స్వర్ణ గ్రామాలుగా తీర్చి దిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు వైసిపి ప్రభుత్వం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి ప్రతి ఇంటికి ఆర్థిక సహాయం పొందగలమని సమావేశంలో అంత ఉత్సాహంగా ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను తెలియజేశారు రానున్న స్థానిక ఎన్నికల్లో వైసీపీ పార్టీకి చట్టం కడతారని ఈ సందర్భంగా మూడు గ్రామాల నాయకులకు హామీ ఇచ్చారు

స్థానిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

గజపతినగరం వైసిపి జడ్పిటిసి అభ్యర్థి మండల సూర్య కళ



ఉదయం ప్రతినిధి – గజపతినగరం

రాబోయే స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి అభ్యర్థి మండల సూర్య కళ కు అఖండ విజయం చేకూర్చాలని ఆమె అన్నారు ప్రచారశీ లో బాగంగా గజపతినగరం మండలం ముచ్చర్ల ఎం కొత్తవలస .రంగు పురం గ్రామంలో మచ్చర్ల ఎంపిటిసి మీసాల సంతోషి తో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు జరగాలంటే వైసిపిని గెలిపించాలని ఆమె కోరారు గ్రామాల్లో మౌలిక వసతులు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరిస్తామని జడ్పిటిసి అభ్యర్థి మండల సూర్య కళ ఎంపీటీసీ అభ్యర్థి మీసాల సంతోషి అన్నారు రాబోయే రోజుల్లో వైసీపీతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు ఈ ప్రచారంలో ఎంపీటీసీ మీసాల సంతోషి మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు డ్రైనేజీ రోడ్లు విద్య ఉపాధి అనే సమస్యలు ఉన్నాయని వాటిని వైసిపి సమన్వయకర్త బొత్స అప్పల నరసయ్య సహకారంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు మండల సురేష్ కరణం ఆదినారాయణ. కే . పైడుపు నాయుడు మీసాల సన్యాసినాయుడు. కర్రి లక్ష్మణ్. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడిని ఖండించాలి

విలేకరిపై దాడికి నిరసనగా గజపతినగరం జర్నలిస్టులు నిరసన



ఉదయం ప్రతినిధి – గజపతినగరం

కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలం సాక్షి రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డి పై దాడి చేసిన దుండగలపై కఠినచర్యలు తీసుకోవాలని గజపతినగరం జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక తాహిసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల విధులను అడ్డుకునేలా బెదిరింపులు దాడులు ప్రతీకార చర్యలు . జరక్కుండా ప్రభుత్వ యంత్రాంగం రక్షణ కల్పించాలని వారు కోరారు ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్ట్ సంక్షేమ సంఘం సభ్యులు టీ.శ్రీనివాసరావు. తిరపతి రావు, వెంకట్రావు. బి.కృష్ణరావు, బి.నారాయణ అప్పలనాయుడు. రత్నాకర్. రవి. జగదీష్. శంకర్. రాజు. లక్ష్మణ్. సురేష్. శంకర్ పాల్గొన్నారు.?

242 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం



ఉదయం ప్రతినిధి – చీపురుపల్లి

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 242 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించగా 242 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించి ఓటు వేశారని ఆర్వో ఎస్ తవిటి నాయుడు తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికల కమీషన్ సమయం కేటాయించగా, ఆఖరి నిమిషంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించే ఉద్యోగులు రావడంతో 5.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

Owner,Editor, Publisher : SIVA SANKARA VENKATA PRASADA RAO PALLA, Published from H.NO: 1-19-17, BC COLONY, AGRAHARAM, VIZIANAGARAM, ANDHRA PRADESH - 535004. Printed at NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA , KURNOOL, ANDHRA PRADESH - 518380.
Editor : SIVA SANKARA VENKATA PRASADA RAO PALLA. Registration Number : APTEL/26/A5462